చందు పెళ్ళి అట్టహాసంగా జరిగిపోయింది.

తండ్రి లేకపోయినా అన్నగారు చెల్లెలి పెళ్ళి వున్నంతలో ఘనంగానే జరిపించారు.

అన్నట్టు పేరు చెప్పలేదు కదూ చందు మా అక్కయ్య కొడుకు. సాధారణంగా మా బంధువుల్లో ఏ ఫంక్షన్ జరిగినా హడావిడంతా నాదే. నాకు చిన్నప్పట్నించీ సరదాలు, అల్లరీ ఎక్కువ. అవి పెళ్ళయి పిల్లలు పుట్టినా తగ్గలేదు.

# హంగివ్వాలి?



అందుకే మా వాళ్ళంతా ఏమున్నా లేకపోయినా ముందు నన్ను పంపుతారు. ఏ పరిస్థితుల్లోనైనా నేను ఫంక్షన్‌కి వెళ్ళకపోతే ఫంక్షన్ పూర్తయ్యేదాకా నన్ను తల్చుకుంటూనే వుంటారు.

"మా యమున వుంటేనే సందడి" అంటూంటారు.

అలాగే చందు పెళ్ళిలో కూడా చాలా హడావిడి చేశాను. (హడావిడంటే పెళ్ళివార్ని ఏడిపించడం అను కునేరు. కాదు! సరదాగా కబుర్లు చెప్పి నవ్వడం, నవ్వించడం లాంటివి మాత్రమే).

మా అక్క కూతుళ్ళు రాజీ, గిరిజ, కోడలు శివాని, చిన్నక్క కూతురు శేషు, చెల్లెలి కూతురు వేణు నా అసిస్టెంట్స్.

పాటలు, పద్యాలు, పోటీలు సరదాగా గడిచి పోయింది. పెళ్ళి కూతురు వైపు వాళ్ళు కూడా సరదా గల వాళ్ళుకాబట్టి, ఎక్కువమంది యువతీ యువకులు కాబట్టి మా సరదాలకి మరికాస్త కళవచ్చింది.

రావినూతల సువర్ణాకన్నన్

సదస్యం, నాగవల్లి లాంటి నవ్వుల జల్లుల్తో ముగిశాయి. ఇంక మిగిలినవి అప్పగింతలు.

సాధారణంగా అప్పగింతలనగానే అంతవరకు వున్న ఉత్సాహం మాయమై ఒకరకమైన దిగుల్లాంటిది ఆవరి స్తుంది పరిసరాలంతా. మా అక్క నా చేతికి కుంకుమ భరిణ ఇచ్చి ఆడపెళ్ళివాళ్ళని పిలవమనడంతో నేనూ, మా అక్క పెద్దకూతురు చిట్టి పెళ్ళివారి దగ్గరికెళ్ళాం.

కూర్చుని కబుర్లాడుకుంటున్న పెళ్ళివారు మమ్మల్ని చూసి కంగారుగా లేచి ఆహ్వానించారు.

"పెళ్ళి బాగా చేశారు. చాలా సంతోషం. రేపు ఉదయం మా ఇంట్లో సత్యన్నారాయణ వ్రతం. మీరంతా తప్పకుండా రావాలి. పిల్లతో వచ్చేవాళ్ళు బట్టలు సర్దుకోండి" అంటూ లాంఛనంగా అందరికీ బొట్టుపెట్టి చెప్పాను.

అందరూ మౌనంగా తలలూపారు.

కొందరు అప్పగింతలకి ఏర్పాట్లు చేస్తున్నారు.

భోజనాలు కాగానే అప్పగించుకుని, పిల్లని తీసుకుని మేం వెళ్ళిపోవాలి.

ఆడపెళ్ళివారిల్లు హైదరాబాద్‌లో. మా వాళ్ళిల్లు సికింద్రాబాద్‌లో.

మా వాళ్ళంతా కూడా సర్దుళ్ళలో పడిపోయారు. కానీ నాకు మాత్రం ఓ ముఖ్యమైన కార్యక్రమం మిగిలిపోయింది. అదెలా చెయ్యాలో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు.



ఇటీవల షిప్‌యార్డ్ రచయితల సంఘం, విశాఖవారి ఆధ్వర్యంలో జరిగిన 'ఆంధ్ర చిత్ర శిల్పులు' గ్రంథావిష్కరణ సభలో సర్వశ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ, ఆర్.కె.ఆర్. గోనెల, అంట్యాకుల పైడిరాజు, గ్రంథ రచయిత ముంకర చలపతిరావు

అదేవిటంటే, సాధారణంగా పెళ్ళి చేసుకుని వచ్చేస్తూ ఆడపిల్ల వాళ్ళింట్లోనుంచి ఏదో ఒక వస్తువుని వాళ్ళకి చెప్పకుండా తీసుకొచ్చేయాలి. అంటే దొంగతనం అన్నమాట.

అయితే పెళ్ళి సత్రవులో జరగడంవల్ల అక్కడి సామాన్లన్నీ సత్రవువే. పెద్ద పెద్ద జగ్గులు, బక్కెట్లు పళ్ళాలు. వాటిమీద సత్రవు పేర్లు తాటికాయంతేసి వున్నాయి.

మాకు నీరసం ఆవరించేసింది. పోనీ అదే ఒకటి తీసుకుపోదామా అనుకున్నాం కాసేపు. కానీ ఏ వస్తువు పోయినా బోలెడు డబ్బు కట్టాలి పాపం వాళ్ళు. అదీగాక రేపెవరైనా ఆ వస్తువు, దానిమీదున్న పేరు మాసి ఇంక మేం ఎక్కడికెళ్ళినా దొంగల కింద మాస్తారేమో అన్న భయం కూడా వుండి సత్రవు సామాన్లు దొంగిలించే ప్రయత్నాన్ని విరమించు కున్నాం.

అయితే, మరేం తీసికెళ్ళాలి?

అందరం మేడమీద ఓ మూలకెళ్ళి కాసేపు చర్చించుకుని, ఎలాగైనా పెళ్ళివారున్న రెండు గదుల్లోంచే వాళ్ళ సామాను ఏదైనా సరే తేవాలని నిర్ణయించుకున్నాం. అయితే అదీ కుదిరేలా లేదు.

ఎందుకంటే ఆ గదుల నిండా చాలా మంది ముత్తయిదువులు కూర్చుని, పడుకుని ఆపసోపాలు పడుతున్నారు. అయినా తప్పదుగా. అందుకే నేను, రాజి, శివాని, శేషు కలిసివెళ్ళి వారి గదులకేసి నడిచాం.

"రండి, రండి" అంటూ ఆప్యాయంగా ఆహ్వానించారక్కడివాళ్ళంతా.

ఆహ్వానించరూమరి! హడావిడి చేసే పిన్నత్త గారూ, ఆడబడుచులూ, తోడికోడలూనాయె! లోపలి కెళ్ళి కూర్చున్నాం.

బానే వుంది. కానీ అంతమందిలోంచి ఏ వస్తువైతే మాత్రం ఎట్లా తస్కరించడం!

మాట్లాడుతూనే ఓ సారి గదంతా కలియచూశాం. పెద్ద పెద్ద గంగాళాలూ, సూట్ కేసులూ లాంటివి తప్ప దొంగతనంగా తీసికెళ్ళేందుకు వీలుగా వుండేవేం కనిపించలేదు. వెతగ్గా వెతగ్గా అక్కడ మూలగా వున్న ఓ


New Orson
Black Belt Unbeatable.



fully automatic
SONY-ORSON'S Exclusive Dealers :
శ్రీనివాస ఎలక్ట్రానిక్స్
10, వెజిటబుల్ మార్కెట్ బిల్డింగ్స్,
గుంటూరు-3, ఫోన్: 22034
TARA-263



నూతన యవ్వనం పొందండి
సంతానవంతులుకండి!



చర్మ వ్యాధులనుండి
విముక్తులుకండి!
దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేక పోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు ఆయుర్వేద చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.
క్యాంపులు:* ప్రతి ఆదివారం భీమవరం-షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు.
* ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి-హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.
డా డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ - 521 301
ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540

టిఫిన్ బాక్స్ మీద పడ్డాయి మా కళ్ళు.

కళ్ళతోనే మాట్లాడుకున్నాం దాన్ని తస్కరించా లని. కానీ ఎలా?

ఆడపెళ్ళివారు ఏవేవో మాట్లాడుతున్నారు. మేం ఊ కొడుతున్నాం. కానీ టిఫిన్ బాక్స్ తీసుకోవడం మాత్రం కుదర్లేదు.

ఇంక ఇలా కాదని బైటికొచ్చేసి మరోసారి అత్యవసర సమావేశం జరిపాం.

గుసగుసలు అయ్యాక వేణుని కూడా తీసికెళ్ళి, మేం మాట్లాడుతూవుంటే అది టిఫిన్ బాక్స్ తస్కరించేట్టు నిర్ణయించాం. అందరికన్నా అదే చిన్న పిల్ల విషయం దాంతో చెప్పాం.

"అమ్మ బాబోయ్! వాళ్ళు చూస్తే దొంగనుకుని పట్టుకు బాదేస్తారు" అంటూ హడిలిపోయింది వేణు.

"ఫరవాలేదులే! మేం వాళ్ళందర్నీ మాటల్లో పెట్టి దృష్టి మరలుస్తాం. ఎంచక్కా నువ్వు దాన్ని తీసికెళ్ళిపో" అంటూ బతిమాలి బతిమాలి దాని కాళ్ళు పట్టుకునేంత పనిచేసి చివరికి ఎలా అయితేనేం దాన్ని ఒప్పించాం. వేణుతో సహా మళ్ళీ అందరం పెళ్ళివారి గదుల్లో కెళ్ళాం. మళ్ళీ నవ్వుతూ ఆహ్వానించారు వాళ్ళు.

మేం వేణు మొహం చూశాం.

దాని మొహం పాలిపోయింది. చలి జ్వరం వచ్చిం దానిలా నిలువెల్లా ఒణికిపోతోంది.

'మరేం ఫరవాలేదే!' అన్నట్టు కళ్ళతోనే ధైర్యం చెప్పాను.

పెళ్ళివారితో పెళ్ళి గురించే కాకుండా అర్థం పర్థంలేని అడ్డమైన వాగుడూ వాగేస్తున్నాను. మిగతా వాళ్ళు వంత పాడుతున్నారు మధ్య మధ్య, "ఇంకా తియ్యవేం?" అన్నట్టు వేణుకేసి, బాక్స్‌కేసి తరిమి చూస్తూ!

వేణు కిటికీ దగ్గరికి వెళ్ళి నిల్చుంది.

దాని ఒళ్ళంతా చెమటలు దిగజారిపోతున్నాయి. 'తొందరగా తియ్' అన్నట్టు కళ్ళు పెద్దవి చేస్తూ సైగచేశాను. ఎలా అయితేనేం నానా అవస్థా పడి టిఫిన్ బాక్స్ మీద చెయ్యేసింది వేణు.

"ఏమ్మా? ఏం కావాలి!" పెళ్ళి కూతురి వదిన వేణుని చూస్తూ చిరునవ్వుతో అడిగింది.

అంతే! కొయ్యబారిపోయింది వేణు.

వెంటనే బావురుమంటూ ఏడ్చేసింది.

బిత్తరపోయారంతా.

మేం మరింత కంగారుపడిపోయాం.

"ఏం జరిగింది" అంటూ దాని చుట్టూ చేరా రంతా.

"ఏం జరిగిందమ్మా? ఎందుకలా ఏడ్చావ్?" బుజ్జగిస్తూ అడిగిందో ఇల్లాలు.

"అది కాదంటీ మా యమున పిన్ని..." ఏదో చెప్పబోయింది... నా గుండె ఆగినట్టయింది. చటుక్కున దాని నోరు మూసేసి...

"దీని వంట్లో బావుండలేదంటీ! అది వద్దం టుంటే బలవంతంగా ఓ టేబ్లెట్ వేశాను. అదీ చెప్తోంది" అంటూ దాన్ని అవతలికి లాక్కెళ్ళాను. నా వెనకే నా బృందమూ బిలబిల్లాడుతూ వచ్చేశారు.

ఇవతలికొచ్చాక అందరం కలిసి వేణుని తిట్టి పోశాం.

"మరేం చెయ్యను ఆవిడలా అడిగితే" అంది వేణు కళ్ళు తుడుచుకుంటూ.

"చేసిన నిర్వాకం చాలుగానీ, నువ్వీ సంగతి ఎవరికీ చెప్పకు" అని దాన్ని పంపేశాం.

"పోనీ వద్దులే పిన్నీ" భయంగా అంది రాజి.

"ఛ! సిగ్గులేదూ! ఇంతవరకూ మనకి అపజయం అన్నది లేదు. ఎలాగైనా అనుకున్నది సాధించి తీరాలి" అన్నాను కోపంగా.

"పిన్నీ! దాన్ని నేను తెస్తాను" శేషు ధైర్యంగా ముందుకొచ్చింది.

"నిజంగా. నిజమే?" ఆనందంగా అన్నాను.

"అవును. నువ్వు వాళ్ళని మాటల్లో పెట్టు. నేను టిఫిన్ బాక్స్ తీసుకొచ్చేస్తాను" అంది శేషు.

ఓ.కె. అంటే ఓకే!

మళ్ళీ అందరం పెళ్ళివారి గదుల కేసి నడిచాం.

ఈసారి వాళ్ళ కళ్ళలో ఆశ్చర్యం లాంటిది కని పించింది. ఎక్కువసేపు లేదు. అంతా అప్పగింతలకి అరేంజ్ చెయ్యడంలో హడావిడిగా వున్నట్టున్నారు.

# హవాయీహుమాయి *



నీపాట
మనసుల్ని సైతం దూదిపింజలుగా చేసి
గిరగిరా తిప్పుతూ
భార జీవన వలయాల్లోంచి
పైకెగరేసుకు పోయే హోరుగాలి!
నీ పాట
కడగండ్ల బండలను బద్దలు చేసే జలపాతం!
నీ పాట
సతతం ఉత్తేజపరచే
విరామ మెరుగని నిర్నిద్ర సముద్ర ఘోష!

దూర దూర గగనాంచలాల్లోంచి
ఉరుముతూ వచ్చే నీ గొంతు
'కోయీ హమ్ దమ్ నహో'
అనే శబ్దాల్లో సుళ్ళు తిరుగుతూ
చెవిని తాకుతోంది
గుత్తుగా పూసిన గులాబీ పొదలలోంచి
'రూప్ తెరా మస్తానా' అంటూ నీ గొంతు
గుసగుసలు చేస్తోంది!
నీవు నటించిన పాత్రలు
తెరలు తెరలుగా నవ్వుల తరగల్ని
సృష్టిస్తూనే వున్నాయి!
నిన్నటి దాకా చిద్విలాసమైన
నీ జీవ హాసాన్ని
ఏ దుశ్శక్తి నేటి ఉదయానికి
కేవలం ఒక జ్ఞాపకంగా మార్చింది?
నీ సంగీత స్వర పేటికను ఛిద్రం చేసి
ఏ సముద్ర గర్భాంతరాల్లోకి విసిరేసింది?
గ్రీష్మాన్ని దాటి వసంతం దాకా వినిపించే
ఎలకోయిల కలకూజితం
మధుమాసం మధ్యలోనే ఎలా ఆగిపోయింది?

ఇప్పుడు
ఎద తుదిలేని వ్యధతో రగులుతోంది
నీ స్మృతి నిప్పుకణికలా
కణకణ మండుతోంది!

నీ పాటలు
మాధురీ జగత్తుకు పూలదారులు
నీ ప్రతి గీతి
రస రమ్య జగతికి తెరచివుంచిన
రహదారి
నీ గొంతు ఆగిపోయినా
నీ పాట హవాయీ హుమాయిపై
సాగిపోతూనే వుంటుంది!

—శశికాంత్ శాతకర్ణి

* గుర్రం

గదిలో ఓ నలుగురైదుగురు మాత్రం వున్నారు.

మాకు ధైర్యం వచ్చింది.

తలో మూలకీ చేరాం.

పెళ్ళి కూతురు తల దించుకుని ఓ పెట్టెమీద కూర్చుంది. తారు డబ్బా లాంటి ఓ ఇల్లాలు ఒంటి నిండా ఒంటెడు నగలు దిగేసుకుని ఎలక పిల్లలాంటి పిల్లాణ్ని ఎత్తుకుని ఓ బియ్యం బస్తామీద కూర్చుంది.

ఆవిడ దృష్టంతా మా మీదే వుంది. ఆవిడ దృష్టి మారితే తప్ప మా శేషు ఆ టిఫిన్ బాక్స్ తియ్య లేదు. అందుకే ఆవిణ్ని మాటల్లో పెట్టే బాధ్యత నా మీదేసుకున్నాను. అనుకున్న ప్రకారం వెంటనే ఆవిడతో సంభాషణకి దిగాను. రాజి, గిరిజ మిగతా వాళ్ళతో మాటలు కలిపారు కంగారుగానే.

ఎన్నో మాటలు మాట్లాడాను. కానీ శేషు బాక్స్ తియ్యలేదు. నాకు చిర్రెత్తుకొస్తోంది.

బియ్యం బస్తామీది ఇల్లాలు శేషు కేసి మాస్తోందేమో అన్న అనుమానం వచ్చి మూలగా వున్న ఓ బుట్టకేసి మాస్తూ, "ఆ మూల బుట్టలో ఏం వచ్చా యంటారు?" అన్నాను.

"పూలనుకుంటాను" అందామె వెనక్కి మాస్తూ.

"అబ్బే! పూలబుట్టలా లేదండీ! తమలపాకులు వచ్చుంటాయి" అన్నాను.

ఆవిడ నాకెసి 'ఈవిడ కేమన్నా ప్రూ్కా లూజా!' అన్నట్టు ఓ మాపు మాసి, "అంతే అయుం టుంది' అంది ముభావంగా.

నాకు చిరాకేసింది. ఆవిడ దృష్టి మరలుద్దామని ఎంత ప్రయత్నించినా ఆవిడ దృష్టంతా కిటికీ మీదే! ఇంక ఇలా కాదని లేచి, ఆవిడ ఒళ్ళోని ఎలకపిల్ల బుగ్గలు నొక్కుతూ, "మీ అబ్బాయా! చాలా ముద్దొస్తున్నాడు" అన్నాను.

ఆవిడ మొహం వింతగా మెరిసింది.

"అవును. మా అబ్బాయే. నా పోలికే అంటా రంతా" మురిసిపోతూ అంది.

'అవును తల్లీ! కనిపించడంలా' అని మనసులో అనుకుని, "బాబుకెంత వయస్సు" అన్నాను ఓసారి శేషుకి సైగచేసి, ఆవిడ కడ్డంగా నిల్చుని.

ఆవిడ ఏదో అనబోయింది. అయితే నేనా అవకాశం ఇవ్వకుండా "ఛీ! ఛీ! ఓంతినావ్నా, నవ్వు" అంటూ ఆవిడ పిల్లాణ్ని ముద్దులాడ్డం మొదలుపెట్టాను.

"అబ్బ! మీకు పిల్లలంటే అంత ముద్దా!" అంటూ తను ముద్దుల మూటని నాచేతి కిచ్చే సిందావిడ.

నేను హడిలిపోతూ వాడికేసి మాశాను. కారణం వాడి కళ్ళూ, ముక్కూ ఏకమైపోయాయి.

తల్లి తనని పరాయివాళ్ళ కివ్వడం వాడికి నచ్చ లేదులా వుంది. కళ్ళూ, ముక్కూ నా చీరకేసి రుద్దేస్తూ ఆరునొక్క రాగాన్ని ఆలపించాడు. 'రెండు వేల రూపాయిల పట్టుచీర గోవిందా' అని మనసులోనే ఏడుస్తూ వాణ్ని ముద్దుపెట్టుకున్నాను.

'ఎంత నిగర్వి. పరాయి వాళ్ళ బిడ్డని కూడా ఎంత అపురూపంగా మాస్తోందో' ఆనందంగా అందావిడ. అవును నా బాధ ఆవిడకేం తెలుసు!

శేషు మెల్లగా బైటికెళ్ళిపోయింది.

నా కళ్ళు తళుక్కుమన్నాయి.

కారణం-అక్కడ టిఫిన్ బాక్స్ లేదు!

పిచ్చి ఆనందం వచ్చేసింది.

'అమ్మయ్య'అనుకుని గభాల్న పిల్లాణ్ని ఆవిడ ఒళ్ళో పడేసి బైటికి పరిగెత్తాను.

ఆవిడ బిత్తరపోయింది.

"నిజంగా మెంటలే ఈవిడకి" అంది గొణుగు తున్నట్టు. అయినా నేను పట్టించుకోలేదు.

అందరం గదిలోకి పరిగెత్తికెళ్ళి బాక్సుని పెట్టె అడుగున దాచివస్తున్న శేషుని అభినందనలతో ఉక్కిరి బిక్కిరి చేసేశాం.

అది ఎవరెస్ట్ ఎక్కినంత పోజు పెట్టింది.

మళ్ళీ అందరం ఇవతలగా వచ్చి జరిగిందాన్నిగురించి చెప్పుకుని పగలబడి నవ్వుకున్నాం.

"దొంగతనం చెయ్యడంలో ఇంత కష్టం వుంటుం దా?" అంది శేషు.

గదిలో ఎలకపిల్లని ముద్దులాడేప్పుడు నా మొహం ఎలా వుందో మా శివాని వర్ణించి చెప్తుంటే అందరికీ నవ్వే! హాయిగా నవ్వుకున్నాం.

"ఏవిటంతలా నవ్వేసుకుంటున్నారు. కాస్త మాక్కూడా చెప్పకూడదూ!" అంటూ వచ్చారు పెళ్ళి కూతురి అన్నా వదినలు.

వాళ్ళకేదో సర్దిచెప్పి పంపేశాం.

** ** ** **

సత్యన్నారాయణ వ్రతం ముగిసింది.

అందరి భోజనాలూ అయ్యాయి.

ఫంక్షన్ కొచ్చిన పెళ్ళివారు వెళ్ళగానే టిఫిన్ బాక్స్ తీసి మాసుకోవాలని మాకందరికీ తెగ ఆత్రుతగా వుంది.

అందరూ బయల్దేరారు.

"పిన్నిగారూ!" అంటూ వచ్చింది పెళ్ళికూతురి వదినగారు.

"ఏవిటమ్మా" అంది మా అక్కయ్య.

క్షణం తటపటాయించిందావిడ.

మేమంతా కుతూహలంగా మాశాం.

"మరేం లేదండీ! మొన్న స్నాతకం రోజున మీరు లడ్డూలు పెట్టిచ్చిన టిఫిన్‌బాక్స్ పెళ్ళిలో పోయింది. మరోసారి మాసి... దొరక్కపోతే... కొని..." చెప్పలేక చెప్పలేక చెప్పిందావిడ.

"ఓస్! ఈ మాత్రందానికి మళ్ళీ కొనివ్వాలా! అసలు మేం పెద్దగా వాడం. మరేం బాధపడకండి" అంది అక్కయ్య తేలిగ్గా.

మా మొహాలు తెల్లగా పాలిపోయాయి.

ఒకరి మొహాలు ఒకళ్ళు కంగారుగా మాసు కున్నాం.

కొంపతీసి మనం అంత కష్టపడి దొంగిలించిన టిఫిన్‌బాక్స్...

అనుమానంతో అందరం ఒక్క అంగలో మేడ మీద పెట్టిన పెట్టె తీసి, బట్టల అడుగున దాచిన టిఫిన్ తీసి మాశాం.

అంతే, మా మొహాలు మాడిపోయాయి. దాని మీద కె.హెచ్.ఆర్. అన్న అక్షరాలు తాటికాయలంతేసి వున్నాయి. అయితే అడుగుభాగంలో వున్నాయి. అది మా బావగారి పేరు.

*

## మానసిక సమస్యలు - సమాధానాలు పుస్తకావిష్కరణ



ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి రచించిన 'మానసిక సమస్యలు - సమాధానాలు' పుస్తకావిష్కరణ సభ అక్టోబర్ 25న హోటల్ అనుపమలో జరిగింది. శ్రీ తుర్లపాటి కుటుంబరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ మెడికల్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె.ఎస్. రావుగారు పుస్తకాన్ని ఆవిష్కరించారు. గ్రంథ స్వీకర్త శ్రీ బలరామ్, వక్త శ్రీ సి. రాఘవాచారి ప్రసంగించారు. గ్రంథకర్త ఉపన్యాసం తరువాత డాక్టర్ ఎ. శంకరరావు, డాక్టర్ సమరం, శ్రీ కోగంటి గోపాలకృష్ణయ్య ప్రభృతులు ప్రసంగించారు.